**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 12.06.2024** **సమయం:19:05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఇటలీలో ఈ నెల 14న జరగనున్న జీ7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రేపు ఇటలీలోని అపులియాకు బయలుదేరి వెళతారు.
2. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.
3. వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు తన మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో 100 రోజుల వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై విపులంగా చర్చించారు.
4. నైరుతి రుతుపవనాలు ఈరోజు మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, యావత్ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలకు మరింత విస్తరించాయి.

---------------

**PM ITALY VISIT**

ఇటలీలో ఈ నెల 14న జరగనున్న జీ7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రేపు ఇటలీలోని అపులియాకు బయలుదేరి వెళతారు. విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా ఈరోజు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.... వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ చేస్తున్న తొలి విదేశీ పర్యటన ఇదేనని చెప్పారు. భారత్‌తో పాటు జి7 సదస్సుకు హాజరయ్యే ఇతర ప్రపంచ నాయకులతో చర్చలు జరిపేందుకు ఈ పర్యటన ఒక సదవకాశంగా ఉంటుందని వియన్ క్వాత్రా అన్నారు. జీ7 సదస్సులో భారత్ పాల్గొనడం ఇది 11వ సారి కాగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సదస్సులో వరుసగా ఐదవసారి పాల్గొంటున్నారు. సదస్సు సందర్భంగా ప్రధాన మంత్రి G7 నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహిస్తారు. గత ఏడాది అబుదాబిలో జరిగిన COP 28 సమ్మిట్ సందర్భంగా ఇద్దరు ప్రధాన మంత్రులు చివరిసారిగా కలుసుకున్నారు. (NSD)

--------------

**OATH**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ కేసరపల్లి ఐటి పార్క్ వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఈ ఉదయం చంద్రబాబు నాయుడు చేత ప్రమాణం చేయించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు కే పవన్ కళ్యాణ్, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా 24 మంది శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆరోగ్య మంత్రి, బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గట్కరి, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రులు బండి సంజయ్, రామోహన్ నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పనీర్ సెల్వం, మాజీ

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, సినీ నటులు చిరంజీవి, రజనీకాంత్ లు పాల్గొన్నారు. (MIDDAY)

-------------

**PM - NAIDU**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను కీర్తి శిఖరాలకు తీసుకెళ్లేందుకు, రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు పూర్తిగా కట్టుబడి ఉందని సోషల్ మీడియా పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. (NSD)

-------------

**AGRICULTURE - FARMERS**

వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు తన మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో 100 రోజుల వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై విపులంగా చర్చించారు. ప్రధానమంత్రి సంకల్పం ప్రకారం పనులు వేగవంతంగా జరిగేలా వ్యవసాయ ఆధారిత పనులపై దృష్టి సారించాలని రైతు ఆధారిత పనులపై దృష్టి సారించాలని చౌహాన్ అధికారులకు సూచించారు. అలాగే వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, ఇతర పరికరాలు సులువుగా లభ్యమయ్యేలా చూడాలని మంత్రి చెప్పారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. (NSD)

-------------

**RAILWAY - REVIEW MEETING**

రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ న్యూఢిల్లీలో రైల్వే బోర్డు సభ్యులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికతను సాకారం చేసేందుకు, భారతీయ రైల్వేలను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేగా మార్చేందుకు సమిష్టిగా పని చేయాలని ఈ సందర్భంగా రవ్ నీత్ సింగ్ అధికారులను కోరారు. రైల్వే అనేది సామాన్య ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా మార్గం అని అన్ని తరగతులకు - ప్రత్యేకించి - పేదలకు సేవలందించేందుకు భారతీయ రైల్వే అన్ని ప్రయత్నాలు చేయాలని కూడా సింగ్ పేర్కొన్నారు.

భారతీయ రైల్వేలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాల గురించి రైల్వే బోర్డు సభ్యులు మంత్రికి వివరించారు.  (NSD)

--------------

**SITHARAMAN**

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా నిర్మల సీతారామన్ ఇవాళ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మరోసారి తనకు ఆర్థిక మంత్రిగా పనిచేసేందుకు అవకాశం లభించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ళలో దేశంలో పటిష్టమైన నాయకత్వం, అభివృద్ధికి అనుకూలమైన పరిపాలన కారణంగా వివిధ రంగాల్లో పరివర్తన రావడంతో పాటు బలమైన అర్థిక వ్యవస్థ ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానపరమైన అంశాల గురించి నిర్మల సీతారామన్ కు ఆర్థిక, కార్పోరేట్ వ్యవహారాల కార్యదర్శులు ఈ సందర్భంగా వివరించారు. **(NSD)**

-------------

**JOSHI**

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు న్యూఢిల్లీలోని తమ కార్యాలయంలో ఆహార, పౌర సరఫరాల శాఖ అధికారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సహాయమంత్రులు బి.ఎల్. వర్మ, నిము బేన్ బంభానియా లు కూడా పాల్గొన్నారు. ప్రజలకు ఆహార భద్రతను అమలు చేయడంలో భాగంగా పౌర సరఫరాల వ్యవస్థను మెరుగు పరిచేందుకు అనుసరించాల్సిన కీలక వ్యూహాల గురించి ప్రహ్లాద్ జోషి ప్రధానంగా చర్చించారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాలు, సంప్రదాయేతర ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న న్యూఢిల్లీలో అధికార బాధ్యతలు స్వీకరించారు. **(NSD)**

-------------

**IMD HEATWAVE**

ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో వచ్చే 4 - 5 రోజుల్లో తీవ్రమైన వేడి పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్

ప్రదేశ్, జమ్మూ డివిజన్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలలో వేడి పరిస్థితులు ఉండవచ్చని కూడా అంచనా వేసింది. రాబోయే మూడు రోజుల్లో దేశ తూర్పు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతల్లో చెప్పుకోదగిన మార్పు ఏది ఉండదని పేర్కొంది.

కాగా, నైరుతి రుతుపవనాలు ఈరోజు మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, యావత్ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలకు మరింత విస్తరించాయి. ఒడిశాలోని మరికొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ కార్యాలయం అంచనా వేసింది.

రానున్న 3 - 4 రోజుల్లో కోస్తా ఆంధ్ర ప్రదేశ్, వాయువ్య బంగాళాఖాతం అలాగే రానున్న 4 - 5 రోజుల్లో పశ్చిమ బెంగాల్, సిక్కిం, భారత ఈశాన్య ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ అంచనా వేసింది. (NSD)

--------------

**NCB**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈరోజు నుంచి ఈ నెల 26వ తేదీ వరకు దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాల నియంత్రణ కేంద్రం–**NCB** మత్తు రహిత భారత పక్షోత్సవాలను నిర్వహిస్తుంది. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. **(NSD)**

-------------

**SANJIO EP-I 12.06.2024**

**PM - NAIDU**

Prime Minister Narendra Modi has congratulated N Chandrababu Naidu on taking oath as the Chief Minister of Andhra Pradesh. In a social media post, Mr Modi said, the TDP, Jana Sena and BJP Government is fully committed to taking Andhra Pradesh to new heights of glory and fulfilling the aspirations of the state's youth.

**<><> DIPENDRA/ 1623**

**SANJIO EP-I 12.06.2024**

**RAILWAY - REVIEW MEETING**

Minister of State for Railways, Ravneet Singh conducted high level review meeting with Railway Board members in New Delhi. During the

meeting, he urged the officials to work collectively as a team to realize the vision of Prime Minister Narendra Modi and transform Indian Railways into one of the best Railways in the world. Mr Singh also emphasized that Railways is a convenient mode of transport for the common people and Indian Railways should make all efforts to cater to all classes especially poor. During the meeting, the Railway Board Members presented a brief overview of Railways and apprised the Minister about various ongoing activities across Indian Railways.

**<><> DIPENDRA/ 1807**

**SANJIO EP-I 12.06.2024**

**AGRICULTURE - FARMERS**

Agriculture Minister Shivraj Singh Chouhan today discussed the 100-day agricultural action plan in detail with senior officials of his Ministry. Mr Chouhan told the officials that they should focus on farmer-oriented works so that work can be done speedily as per the Sankalp of Prime Minister. The Agriculture Minister gave directions to take strong steps to strengthen the country's agriculture sector. He stressed that the availability of quality fertilizers, seeds and other inputs to farmers should be ensured on priority basis. The Minister also said the farmers should not face any problem in this regard and special care should be taken about this.

**<><>Suparna/1751 hrs**

**SANJIO EP-I 12.06.2024**

**PM ITALY VISIT**

Prime Minister Narendra Modi will be embark on a visit to Apulia, Italy tomorrow to participate in the G7 Summit be held on 14th of this month. Briefing media in New Delhi this afternoon, Foreign Secretary Vinay Kwatra said India has been invited as an Outreach Country. He said this will be the Prime Minister's first overseas travel after assuming office in his third consecutive term. He said the visit will also be an opportunity to engage with other world leaders present at the G7 Summit on issues of importance to India as also to the Global South.

**(S/B VINAY KWATRA)**

This will be India's 11th participation in the G7 Summit and Prime Minister Narendra Modi's
fifth consecutive participation in the Summit. On 14th June, the Prime Minister will participate in the Outreach Session.

**(S/B VINAY KWATRA)**

On the sidelines of the Summit, Prime Minister is expected to hold bilateral meetings with leaders of G7. Mr Modi will hold bilateral meeting with his Italian counterpart Giorgia Meloni. The two Prime Ministers last met during the COP 28 Summit in Abu Dhabi last year.

Replying to a query, the Foreign Secretary said India will be participating at the Ukraine Peace Summit which is to be held in Switzerland, at an appropriate level. Our correspondent reports that around 90 countries will participate in the Ukraine peace summit being hosted by Switzerland this month.

**<><>Suparna/1653 hrs**

**SANJIO EP-I 12.06.2024**

**IMD HEATWAVE**

Heat wave to severe heat wave conditions is likely to continue over parts of Uttar Pradesh, Gangetic West Bengal, Bihar and Jharkhand during next 4 to 5 days. The India Meteorological Department (IMD) has also predicted heat wave conditions over some pockets of Uttarakhand, Punjab, Haryana, Chandigarh, Delhi, Madhya Pradesh, Rajasthan, Himachal Pradesh, Jammu Division and Odisha. It said, there will be no significant change in maximum temperatures over East India during next three days.

On the other hand, Southwest Monsoon has further advanced into some more parts of Maharashtra, entire Telangana and some more parts of Chhattisgarh today. The weather office has forecast that the conditions are favourable for further advance of Southwest Monsoon into some more parts of Odisha,

Coastal Andhra Pradesh and northwest Bay of Bengal during next 3 to 4 days. IMD has predicted heavy to very heavy rainfall over Sub-Himalayan West Bengal, Sikkim and Northeast India during next 4 to 5 days.

**<><>DIPENDRA/1819**

**NCB-**

Narcotics Control Bureau- NCB is observing 'Nasha Mukth Bharat Pakhwada- नशा मुक्त भारत पखवाड़ा' from today to 26th of this month across the country to mark International Day against Drug Abuse and Illicit Trafficking. The aim of this observance is to create awareness amongst the public regarding the ill effect of the Drug Menace. NCB in a statement said that it has set a vision to encourage more and more citizens to take the 'e-pledge' against drug abuse. NSD

**JOSHI:**

Union Minister Pralhad Joshi today held the first meeting with officials of the Department of Food and Public Distribution at his office in New Delhi, along with Ministers of State B.L Verma and Nimuben Bambhania. During the meeting, Joshi discussed crucial strategies and initiatives to strengthen the food distribution system, reaffirming the commitment to ensuring food security for all Indians. Joshi assumed office as the Union minister of Consumer Affairs, Food and Public Distribution and New and Renewable Energy in New Delhi yesterday.NSD 7

**SITHARAMAN:**

Nirmala Sitharaman today assumed charge as the Union Minister of Finance and Corporate Affairs in New Delhi. After assuming the charge, she expressed her sincere gratitude to Prime Minister Narendra Modi for allowing her to work as Union Finance and Corporate Affairs Minister again. She acknowledged strong leadership and development-oriented governance in the last ten years, which have brought transformative changes across various sectors and created a robust and resilient economy. She was briefed on the ongoing policy issues by the Secretaries of the different departments of the Ministry of Finance and Corporate Affairs. NSD

**OATH:**

Telugu Desam Party chief Chandrababu Naidu was sworn in as Chief Minister of Andhra Pradesh today in the presence of Prime Minister Narendra Modi. Chandrababu Naidu and his council of Ministers including actor-turned-politician Jana Sena chief Pawan Kalyan, Chandrababu Naidu's son N Lokesh took oath at around 11.27 am. State Governor Abdul Nazeer administered the oath of office to Naidu and his Council of Ministers. The swearing-in ceremony was organized in a spectacular manner near Kesarapalli village opposite Gannavaram airport, about 16 km from Vijayawada. The 24 Ministers took oath along with Chandrababu Naidu This is the fourth time Chandrababu Naidu took oath as Chief Minister of the State. Prominent persons present at swearing-in ceremony include Maharashtra Chief Minister Eknath Shinde, former Governor Tamilsai, Union Ministers Amit Shah, JP Nadda, Nitin Gatkari, Bandi Sanjay, Ram Mohan Naidu, popular film heroes Rajanikanth, Chiranjeevi, former Vice-President Venkaiah Naidu, Tamil Nadu former Chief Minister O Panneerselvam and former Supreme Court Chief Justice NV Ramana. MIDDAY 15

-------------